రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

తండాకు సంబంధం లేని ఓట్లను తొలగించాలి

నందిగామ డిసెంబరు9,ప్రభాతవార్త : నందిగామ మండలం చాకలిదని గుట్ట తండా పంచాయతీలో ఆ గ్రామానికి సంబంధం లేని కొందరు ఓటర్లుగా నమోదై ఉన్నందున ఆ ఓట్లన్నీ పరిశీలించి ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని ఆయా పార్టీలకు చెందిన గిరిజనులు అధికారులను మొరపెట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో స్థానిక ఎన్నికల కోసం పోటీదారులు ముందస్తుగా ఆయా తండాల్లో జబుక భట్టీల వద్ద దినసరి కూలీలుగా పని చేసే బీహారు రాష్ట్రానికి చెందిన వారి ఆధార్ కార్డులపై ఇష్టానుసారంగా ఓటరు కార్డులకు దరఖాస్తు చేసుకొని తండా ఓటర్లలో కలిపేశారని విచారం వెలుబుచ్చారు.అటువంటి ఓట్లను గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తండాకు సంబంధం లేని వారు ఓట్లు వేయడం గమనించి ఆరా తీయడంతో ఈ వ్యవహారం బయట పడిందని తెలిపారు.ఇటువంటి ఓట్లను విచారించి తక్షణమే తొలగించాలని కోరారు.లేదంటే జరుగబోయే స్థానిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున అల్లర్లు జరిగే అవకాశం ఉందని ఆయా పార్టీల నాయకులు బాహాటంగా హెచ్చరిస్తున్నారు.

ఇది అసలైన ప్రజాస్వామ్యం

మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్

నందిగామ డిసెంబరు9,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ప్రజాదర్బార్ చరిత్రలో నిలిచి పోతుందని ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్ అన్నారు. శనివారం నందిగామ మండలం వేగూరులో ఆయన మాట్లాడుతూ...సామాన్యుడు సైతం ముఖ్యమంత్రికి నేరుగా తన సమస్యను చెప్పుకోవచ్చని ,ఇది అసలైన ప్రజాస్వామ్యమని చెప్పుకొచ్చారు. మొన్నటివరకు కేవలం కొంతమంది వ్యాపారులకు మాత్రమే లోపలికి ఎంట్రి ఉండేదన్నారు. ప్రజాదర్బార్ చరిత్రలో ఒక మైలు రాయిలా మిగిలిపోతుందన్నారు.ప్రజలు ఇదే కోరుకున్నారని దొరల పాలన పోయి ప్రజల పాలన వచ్చిందన్నారు.రాష్ట్ర సచివాలయంలోకి సామాన్యుడు సైతం రావచ్చని కంచెలను తొలగించడం హర్షనీయమన్నారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన మొయినాబాద్ కాంగ్రెస్ నాయకులు

అసెంబ్లీ స్పీకర్‌కు శుభాకాంక్షల వెల్లువ

మొయినాబాద్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: పేదల గొంతుకగా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ ఎల్లప్పుడూ పని చేశారని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న ఆయన అసెంబ్లీలో కూడా పేదల పక్షాన పని చేస్తారని మొయినాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు గంగని అరుణ్‌కుమార్, గుమ్మగుర్తి విజయ్, దినకర్, నాలాటి రవి, సామ్ జాయెల్ తదితరులు శనివారం నాడు గడ్డం ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆయన టెక్స్‌టైల్ శాఖ మంత్రిగా పని చేశారని, పేదల పక్షాన అనేక సేవలు అందించారని వారు గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆయనకు రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా అత్యంత గౌరవ, ఉన్నత పదవిని చేపట్టబోతున్నందుకు చాలా ఆనందంగా ఉందని వారు అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ప్రతిపక్షాల గొంతు నొక్కిన దుర్మార్గపు పాలన నుంచి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని అన్నారు. ప్రజల పక్షాన మాట్లాడే ప్రతిపక్షాలకు గడ్డం ప్రసాద్ తగిన సమయం ఇచ్చి వారికి సహకరిస్తారని అన్నారు. ప్రజలకు మేలు జరుగుతుందంటే ఒక మెట్టు దిగే వ్యక్తి గడ్డం ప్రసాద్ అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారంటీ పథకాల్లో రెండింటిని అమలు చేశారని, మిగిలినవి కూడా రానున్న వంద రోజుల్లో అమలు చేస్తారని అన్నారు.

షాద్‌నగర్ చరిత్రలో సువర్ణాధ్యాయం

-అసెంబ్లీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రమాణస్వీకారం

-షాద్‌నగర్‌లో అంబరాన్నంటిన సంబరాలు

ప్రమాణ స్వీకారానికి వెళ్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో అడుగులు వేస్తున్న యువ కాంగ్రెస్ సీనియర్ నేత మామిడిపల్లి నవీన్ గౌడ్

నందిగామ డిసెంబరు9,ప్రభాతవార్త : షాద్‌నగర్ చరిత్రలో నేడు సువర్ణాధ్యాయమని నందిగామ ఎంపిటిసి,జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నేతలు పసుల బుచ్చయ్య,మామిడిపల్లి నవీన్ గౌడ్‌లు అభిప్రాయపడ్డారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎన్నికల్లో విజయం సాధించి శనివారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయడం షాద్‌నగర్ చరిత్రలో సువర్ణాధ్యాయం అవిష్కృతమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో యంగ్ డైనమిక్ లెజెండరి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...కే .శంకరయ్య అనే నేను ..అంటూ అంసెబ్లిలో ప్రమాణ స్వీకారం చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు కాల్చి,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మారుమూల గ్రామంలో నిరుపేద రైతు కుటుంబంలో పుట్టి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన వీర్లపల్లి శంకర్ గుండె ధైర్యం తెగింపు,తెగువ రవ్వంత అనుకున్న శంకర్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యేను చేసిందన్నారు.షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలకు మంచి రోజులొచ్చాయని పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

మాట తప్పని..మడమ తిప్పని నేత రేవంత్

-ఆరు గ్యారంటీలో రెండు గ్యారెంటీల అమలు

-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం హర్షణీయం

నందిగామ డిసెంబరు9,ప్రభాతవార్త : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంతకం ఆరు గ్యారంటీలపై సిఎం రేవంత్ రెడ్డి తోలి సంతకం చేశారని అందులో భాగంగానే శనివారం ఎఐసిసి అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు,ఆరోగ్య శ్రీని,ఐదు లక్షల నుండి పదిలక్షలు పెంచడం హర్షణీయమని నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక, కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాలలు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్నికల ముందు ఇచ్చిన హామిని సిఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలలో భాగంగా రెండు గ్యారంటీలు అమలు చేశారని,ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వారు తెలిపారు.మరో నాలుగు గ్యారంటీలను సిఎం రేవంత్ రెడ్డి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ ప్రజలందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

శామీర్‌పేట, డిసెంబరు 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10లక్షలకు ప్రభుత్వం పెంచటం జరిగిందని, మహిళలు ఆర్టీసి బస్సులో ఉచితంగ ప్రయాణించటానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం శామీర్‌పేటలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పథకంలో భాగంగ రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసాయంను రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయ ప్రభుత్వ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించి ప్రారంభించారు. అదే విధంగ మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగ ప్రయాణం చేయటానికి మహాలక్ష్మి పథకాన్ని జిల్లా కలెక్టర్

శామీర్‌పేటలో ఆర్టీసి బస్సు మహిళలకు ఉచిత ప్రయాణంను ప్రారంభించి మహిళలతో కలిసి ప్రయాణం చేసిన కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

ఆర్టీసి బస్సులో మహిళలతో కలిసి ప్రారంభించి బస్సులో ఎక్కి ప్రయాణించారు. ఈ సందర్భంగ శామీర్‌పట ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన సమావేశంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ చేయూత పథకం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రభుత్వ హాస్పిటల్స్‌తో పాటు కార్పోరేట్ ప్రైవేట్ హాస్పిటల్స్‌లో రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు పెంచుతూ ఉచితంగ వైద్య సహాయం రాజీవ్‌ఆరోగ్యశ్రీ కింద అందించటానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజలు ఆరోగ్యసేవలు పొందటానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగ మహిళలకు వయస్సుతో సంబంధం లేకుండ బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్స్ ఆర్టీసి పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్ర సరిహద్దుల వరకు ఎక్కడికైనా ఉచితంగ ఆర్టీసి బస్సులో ప్రయాణం చేయవచ్చని అన్నారు. దీంతో పాటు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జి టికెట్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇది మహిళా సాధికరతకు దోహదపడుతుందని, ఆర్టీసి బస్సులు ప్రయాణంలో రక్షణ ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. ప్రతి మహిళ ఆర్టీసి బస్సులో ప్రయాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా ట్రాన్స్‌పోర్టు అథారిటి అధికారి (డిటిఒ) కిషన్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి, వైద్యవిధాన పరిషత్ అధికారి డాక్టర్ కోట్యానాయక్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు ఆనంద్, నారాయణరావు, స్థానిక ఇన్‌చార్జి డాక్టర్ శ్రీకాంత్, జిల్లా అధికారి కృష్ణారెడ్డి, మండల తహసీల్దార్ సత్యనారాయణ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్, ఎంపిటిసిలు డి.సాయిబాబు, ఎస్.ఇందిర, హకీంపేట్ ఆర్టీసి డిఎం భవభూతి, స్థానిక మహిళా పోలీస్ ఎస్ఐ, మహిళా సిబ్బంది, ఆర్‌టిఎ, ఆర్టీసి ఉద్యోగులు, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, కాంగ్రెస్ నాయకులు వై.శంకర్‌గౌడ్, ఎం.మహేందర్‌యాదవ్, కె.కృష్ణారెడ్డి, ఇర్రి రవీందర్‌రెడ్డి,వి.లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, నాయకులు ఎం.అంజనేయులు, బిక్షపతి, నవీన్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రారంభించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేం దర్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి, వైద్యవిధానపరిషత్ అధికారి డాక్టర్ కోట్యానాయక్,పాల్గొన్న అధికారులు

శామీర్‌పేట ఆరోగ్యకేంద్రం వద్ద కాంగ్రెస్ నాయకుల సంబరాలు

ఎఐసిసి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియగాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు కేక్‌ను కట్‌చేసి, టపాసులు పేల్చి సంబరాలను జరుపుకున్నారు. శనివారం శామీర్‌పేటలో వారు సోనియగాంధీ పుట్టిన రోజును ఘనంగ జరుపుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టగానే రెండు గ్యారంటీ పథకాలను అమలు చేయటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టినందుకు కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 5లక్షల నుంచి 10లక్షలకు పెంచటాన్ని ప్రభుత్వం శ్రీకారం చుట్టినందుకు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల కోఆప్షన్‌సభ్యులు ఎండి ముజీబ్, మండల నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మేడ్చల్ బస్ డిపోలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్య కార్యక్రమాన్ని ప్రారంభించిన వజ్రేష్ యాదవ్

ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : తెలంగాణలో నూతనంగా ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షు డు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మహాలక్ష్మీ పథకం పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని మేడ్చల్ బస్ డిపో ప్రాంగణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్‌తో కలిసి వజ్రేష్ యాదవ్ శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు పథకాలను తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. అందులో మహాలక్ష్మీ పథకంతో పాటు రూ. 10 లక్షల వరకు వర్తించే ఆరోగ్య శ్రీ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారని అన్నారు. ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన మూడో రోజే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పథకాలను ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేసి గెలిపించిన రాష్ట్ర ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. మహిళలకు ప్రభుత్వం అందించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చాపరాజు, ఎంపిటిసి కుమార్ యాదవ్, నాయకులు వర్ధారెడ్డి, సత్యనారాయణ, శ్రీని వాస్‌రెడ్డి, వెంకటేష్, మల్లేష్‌గౌడ్, రాఘవేందర్ గౌడ్, రఘుపతిరెడ్డి, బిపిటి రాజు, సంజీవరెడ్డి, నరేందర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అద్రాస్‌పల్లి ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండ అవసరమైన చర్యలు

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 9, ప్రభాతవార్త

అద్రాస్‌పల్లి ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండ అవసరమైన తగు చర్యలు తీసుకుంటున్నట్లు, ఆ భూములపై కీసర ఆర్డీఓ రాజేశ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించినట్లు స్థానికులు ఎవరు కూడ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పందించి స్పష్టం చేశారు. శనివారం వార్తలో 'అద్రాస్‌పల్లి భూకబ్జాలపై దద్దరిల్లిన కలెక్టరేట్' అనే శీర్షిక వెలువడిన సంగతి తెలిసిందే. శుక్రవారం మూడు చింతలపల్లి మండంలోని అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 235గలలో ప్రభుత్వ భూములను కాపాడాలని విచ్చేసి ధర్నా చేసిన సంగతి విధితమే. శనివారం ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పందిస్తూ ఆ భూముల కబ్జాలపై విచారణకు బాధ్యతలను కీసర ఆర్డీఓ రాజేశ్‌కుమార్‌కు అప్పగించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ అద్రాస్‌పల్లి భూములపై ప్రత్యేక అధికారిగ కీసర ఆర్డీఓ రాజేశ్‌కుమార్ బాధ్యతలు అప్పగించినట్లు పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని తమకు అందజేయాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములకు సంబంధించి స్థానికులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అద్రాస్‌పల్లి గ్రామంలోని సర్వేనెంబరు 235లో ఉన్న 15ఎకరాల ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించకుండ అవసరమైన చర్యలు చేపట్టామని అందుకు ప్రత్యేక అధికారిగ కీసర ఆర్డీఓకు బాధ్యతలు అప్పగించామన్నారు. ఈ భూములను సర్వే చేయించటం జరుగుతుందని, కబ్జాకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

వార్త ప్రభావం

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాల అమలుకు శ్రీకారం

టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), డిసెంబరు 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నూతన ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాల్టీలో ఆర్టీసి బస్సును జెండా ఊపి ప్రారంభించి మహిళలకు ఆర్టీసి బస్సు ఉచిత ప్రయాణం సందర్భంగ మహిళలకు ఆయన స్వీట్స్ పంపిణీ చేశారు. అదే విధంగ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగ కేక్‌ను కట్ చేసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ శ్రేణులతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎ.రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మంత్రి వర్గ సమావేశం నిర్వహించి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై చర్చించటం, రెండు రోజుల్లోనే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పుట్టిన రోజును పురస్కరించుకుని మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణంను ప్రారంభించటం చారిత్రాత్మకమని అన్నారు. మహిళలు తెలంగాన వ్యాప్తంగ ఆర్టీసి బస్సులో ఉచితంగ ప్రయాణించటానికి శ్రీకారం చుట్టటం శుభపరిణామమని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, నిరుపేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీకార్డు ఉన్న వారికి రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలను పొందటానికి ఆసుపత్రుల్లో రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు చెల్లింపునకు పెంచుతూ ఆ రెండు పథకాల అమలుకు చర్యలు తీసుకోవటం ప్రజాప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. తూంకుంటలో, బోడుప్పల్‌లో, మేడ్చల్ లో బస్టాండ్‌ల వద్ద ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేస్తున్న మహిళలకు వజ్రేశ్‌యాదవ్ పాల్గొని స్వీట్స్ పంపిణీ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, తూంకుంట మున్సి పాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలు యాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్, మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఆర్.భరత్‌సింగ్, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సి.రాంచందర్ యాదవ్, నర్సింహ్మారెడ్డి, మురళిగౌడ్, వై.నాగేశ్వర్ గౌడ్, వంగ లక్ష్మారెడ్డి, మరి కొందరు, తూంకుంట మున్సిపాల్టీ పలువురు కాంగ్రెస్ నాయకులు. మేడ్చల్ ఎబ్లాక్, బిబ్లాక్ అధ్యక్షులు, మండలాల, మున్సిపాల్టీల,కార్పోరేషన్ల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ అనుబంధ కమిటీల నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తూంకుంటలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ బర్త్‌డే సందర్భంగ కేక్‌ను కట్ చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్,పాల్గొన్న రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, అధ్యక్షులు జైపాల్‌రెడ్డి

ఉద్యోగుల సమస్యలను నూతన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తాం

జిల్లా జెసి,టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఉద్యోగుల జెసి,టిఎన్‌జిఓస్ నాయకలు సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్,పాల్గొన్న టిఎన్‌జిఓస్ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 9, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను నూతన ప్రభుత్వ దృష్టికి తీసువెళతామని మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై ఉద్యోగ నాయకులు సుధీర్ఘంగ చర్చించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మేడ్చల్ జిల్లా జెఎసి అధ్యక్షులు, జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ అధ్యక్షతన జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్ మాటాడుతూ నూతనంగ ఏర్పాటు అయిన రాష్ట్ర ప్రభుత్వంకు నూతన సిఎం ఎ.రేవంత్‌రెడ్డికి ఉద్యోగుల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన కీలక అంశాలపై చర్చించటానికి ఈ సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చించినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసువెళతామన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలను పరిష్కరించటానికి, వేతన సవరణ సంఘం పిఆర్‌సిని తక్షణమే అమలు చేయాలని కోరటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, ఆరోగ్యకవరేజీని నిర్ధారించాలని అన్నారు. ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించటానికి ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగులందరికి సకాలంలో వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులను సత్వరమే క్లియర్ చేయాలని కోరటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు అమలు, పౌరుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి ఉద్యోగులందరు సహకరించటం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిఎన్‌జిఓస్ సెంట్రల్ కమిటీ ఇసి సభ్యులు పాలుబై ఈశ్వర్, జిల్లా అసోసిషియేట్ అధ్యక్షులు శామ్యూల్ పాల్, ఉపాధ్యక్షులు ఎస్.హరియాదవ్, కోశాధికారి గిరికాంత్, జెవిడి మారుతి, చంద్, జేమ్స్‌దాస్, రవికుమార్, భాస్కర్, రాంచంద్రం, నజీమా, జ్యోతి, రాంరెడ్డి, సుజాత, పద్మజ, కె.శ్రీనివాస్, శ్రీకాంత్, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో కోడింగ్ నైపుణ్యతపై అవగాహన

ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఐఈఈఈ-సిఎస్ ఆధ్వర్యంలో 'బ్లైండ్ కోడింగ్' కార్యక్రమం నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎ.మల్లికార్జున్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు తమ కోడింగ్ నైపుణ్యాలను పరిరక్షించుకోవడానికి బ్లైండ్ దోహదపడుతుందన్నారు. వివిధ విభాగాల నుంచి దాదాపు 180 మంది విద్యార్థులు ఈకార్యక్రమం కోసం నమోదు చేసుకున్నారు. ఫ్యాకల్టీ సమన్వయకర్త డాక్టర్ తృప్తి, విద్యార్థి సమన్వయకర్త ఐశ్వర్య, కార్తీక్‌రావు, డీన్ వి.విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొనా న్నరు. ఈవెంట్ విజేతగా సీఎస్ఈ నుంచి కె.శ్రేయరెడ్డి కాగా ఏఐ నుంచి బి.కీర్తన రన్నరప్‌గా నిలిచారు. ఈసందర్భంగా విజేతను అభినందించారు.



కార్యక్రమంలో పాల్గొన్న హెచ్‌ఓడీ మల్లికార్జున్‌రెడ్డి, డీన్ విజయ్‌కుమార్ తదితరులు

ఆరు గ్యారెంటీలు పక్కా అమలు : ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరులో అట్టహాసంగా మహాలక్ష్మి ప్రారంభం

మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పక్కా అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని శనివారం తాండూరులో అట్టహాసంగా ప్రారంభించారు. తాండూరులోని ఆర్టీసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. బస్సులో ఎక్కి వివిద గమ్యస్థానాలకు బయల్దేరిన మహిళలలకు జీరో టికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల మెనిఫేస్టోలో భాగంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద నిరుపేదలకు రూ.10లక్షల వరకు ఉచిత కార్పోరేట్ వైద్య సదుపాయంతో పాటు మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం చేసేందకు మహాలక్ష్మి పథకాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దశల వారిగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు, బాలికలకు, విద్యార్థులకు ఆర్టీసీలో బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ అవకాశం వర్తిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని గుర్తు చేశారు. రాబోయే రోజులలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాకారంతో తాండూరు ప్రాంతాన్ని మరింత అబివృద్ధి దిశలో ముందకు తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డీఎం సమత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు సునితాసంపత్, తాండూరు, బషీరాబాద్ మండలాల ఎంపీపీలు అనితాగౌడ్, కరుణ, జెడ్పిటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పెద్దెముల్ వైస్ ఎంపీపీ మధులత, సీనియర్ నేతలు డాక్టర్ సంపత్‌కుమార్, రవిగౌడ్, పట్లోళ్ల బాల్‌రెడ్డి, అబ్దుల్ రావూఫ్, జనార్దన్‌రెడ్డి, సోమశేకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు, సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు, సోనియా గాంధీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు బొల్లు కిషన్, మర్రి అమరేందర్ రెడ్డి, నంది కంటి రవి తదితరులు

సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు, సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆదం సంతోష్ కుమార్ తదితరులు

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కెకెసి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు

సైఫాబాద్.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి, ఏఐసిసి నేత సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని అఖిల భారత అసంఘటిత కార్మికుల అండ్ ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) ఆధ్వర ్యంలో శనివారం గాంధీభవన్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా కెకెసి నాయకులు కేక్ కట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సోనియాగాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెకెసి రాష్ట్ర ఛైర్మన్ కౌశల్‌సమీర్, కో-ఛైర్మన్ దుగ్యాల వేణుగోపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగళి సంపత్‌రెడ్డి, సహాయ కార్యదర్శి టి.రాజశేఖర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు కృష్ణవేణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్, కెకెసి సభ్యులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కంటోన్మెంట్.. ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లో యూత్ కాంగ్రెస్ నాయకుడు మారుతీ గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్ధం బల్వంత్ రెడ్డి, బట్టల క్రిష్ణ, ఓం ప్రకాశ్, సదానంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీతోను తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది : బొల్లు కిషన్

తెలంగాణ రాష్ట్రం 60 యేండ్ల నుంచి పోరాడుతుంటే ప్రజల ఇబ్బందులు, కష్టాలను అర్థం చేసుకొని తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్ధి అభ్యర్ధి డాక్టర్ జి.వెన్నెల గద్దర్, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బొల్లు కిషన్, సీనియర్ కాంగ్రెస్ నేత మర్రి అమరేందర్ రెడ్డిలు తెలిపారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం ఒసికింద్రాబాద్ జెబిఎస్ వద్ద సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజులో ్లనే 2 గా ్యరంటీ పథకాలను అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నంది కంటి రవి, బాబురావు ముదిరాజ్, ఆర్.డి.నాగేశ్ యాదవ్, డి.బాబురావు, ఎస్.వెంకటేశ్, శ్యామ్‌సన్ రాజు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు

జీడిమెట్ల.. సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా శనివారం రాష్ట్ర కార్మిక నాయకులు చింతల నాగరాజు నివాసంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ మహిళలకు ఉచిత బస్ సౌకర్యము పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టడం జరిగిందని, కనుక తెలంగాణ మహిళలందరూ ఈ ఉచిత బస్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని తెలంగాణ మహిళలందరికీ నాగరాజు పిలుపునిచ్చారు.

60ఏళ్ళ తెలంగాణ రాష్ట్ర కలను
నెరవేర్చిన సోనియాగాంధీ : కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్.. 60ఏళ్ళ తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా మనకు అందించిన తల్లి సోనియాగాంధీ అని, ఈ సందర్భంగా సోనియాగాంధీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తు సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బస్టాప్ వద్ద ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, బాణసంచా కాలుస్తూ సంబారలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరపటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ తల్లికి రాష్ట్ర ప్రజలందరూ చాలా రుణపడి ఉన్నారని, అందుకే ఈ సారి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. సోనియాగాంధీ ఇలాంటి పుట్టిన రోజులు చాలా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి, ప్రేమ్ కుమార్, మధుసూదన్‌రెడ్డి, వంశీ, అనంతయ్య, కెఎస్ఆర్ టీమ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మెహిదీపట్నం.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ జన్మధిన వేడుకలు శనివారం కార్వాన్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల కృష్ణ ఆధ్వర్యంలో కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లంగర్‌హౌస్ డివిజన్‌లోని బిసి బాలుర హాస్టల్‌లోని విద్యార్థులకు పండ్లను పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అన్నారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్టం గట్టి సోనియాగాంధీ రుణం తీర్చుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షులు చంటిబాబు నాయకులు ఆకుల చంద్రశేఖర్, ముంగి రఘుపాల్‌రెడ్డి, వినోద్‌సింగ్, గిరి, అబ్దుల్ అహ్మద్, రామ్‌కుమార్, కిషన్, హాబీబ్, గోవర్ధన్‌రెడ్డి, సియాజ్, వనజా, గిరిజా, సుజాత హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారం వేణుగౌడ్ ఆధ్వర్యంలో.. కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నాగారం వేణుగౌడ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కార్వాన్ పన్నిపుర ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉస్మాన్‌బిన్ నాయకులు దుర్గాప్రసాద్, జగన్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

సికింద్రాబాద్.. సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ తెలంగాణ ప్రధాన కార్యాదర్శి, కంటెస్టెడ్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ ఆధ్వధ్వర్యంలో సీతాఫల్‌మండిలో ఘనంగా జరిపారు. కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు తెలంగాణను జన్మదిన బహుమతిగా ఇచ్చారని అన్నారు. తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు వరాలలో భాగంగా రెండు వరాలను ఇప్పుడు అమలులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఈరోజు నుంచి ప్రజలు లబ్ది పొందవచ్చని తెలిపారు. మిగిలిన వరాలు త్వరలోనే అందుబాటులోకి వస్తాయని వివరించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ వల్ల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆటలు ఇక సాగనివ్వమని హెచ్చరించారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రజలకు తెలుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగిన దౌర్జన్యాలు ఇక సాగబోవని చెప్పారు. ఈ కార్యాక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, షకీల్‌ఖాన్, వాహిద్, గుంటి కృష్ణ, సందీప్, కొండల్ వెంకటేశ్వర్‌రావు ఇతర నేతలు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజ్ ముందు బర్త్ డే కేక్‌ను కట్ చేస్తున్న ఏగూరి ఉదయ్‌కుమార్, నేతలు

రిక్షాపుల్లర్స్ కాలనీలో జరిగిన సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జగదీష్‌గౌడ్

చార్మినార్ వద్ద జరిగిన సోనియా గాంధీ జన్మ దిన వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్

ఒయూ ఉద్యోగినులకు
చీరెలను పంపిణీ చేస్తున్న వలిగొండ నరసింహ్మా నల్లా లతా విశ్వజన్

సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదానం

అడ్డగుట.. సోనియా గాంధీ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటు టీపీసీసీ ఓబీసీ ప్రధాన కార్యాదర్శి ఎం. మోహన్ ఆధ్వర్యంలో శనివారం నార్త్ లాలాగూడలోని నల్లపోచమ్మ దేవాలయంలోని వీర హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా వందలాదిమంది నిరుపేదలకు అన్నదానం కార్యాక్రమం నిర్వహించారు.

ఒయూలో ఘనంగా సోనియా గాంధీ భర్త్ డే వేడుకలు

తార్నాక.. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని తెలంగాణ ప్రజలు ఎప్పటికి మరిచిపోరని టీపీసీసీ మాజీ సంయుక్త కార్యదర్శి, ఒ.యూ పరిశోధక విద్యార్థి ఏగూరి ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. ఏగూరి ఉదయ్‌కుమార్ ఆద్వర్యంలో ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సోనియా గాంధీ భర్త్ డే వేడుకలను కేక్‌ను కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు తప్పకుంటా అమలవుతాయన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిని నమ్మి పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారని రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో రాష్ట్రం అభివృద్ది పథంలోకి వెళ్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు గడ్డం శ్రీనివవాస్, టీజీవీబీ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ప్రశాంత్, ఒ.యూ అధ్యక్షులు తూము నవీన్ యాదవ్, లింగస్వామితో పాటు కాంగ్రెస్ నాయకులు, జేఏసీ నాయకులు జంపాల రాజేష్ తధితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్‌లో సోనియాగాంధీ జన్మదినం

కెపిహెచ్‌బి కాలనీ.. ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం వివేకానంద నగర్ డివిజన్‌లో ఘనా జరిగాయి. వివేకానంద నగర్ డివిజన్‌లో గల రిక్షాపుల్లర్స్ కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంటెస్టె కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్‌గౌడ్ చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జగదీష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ తెలంగాణ అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొటి ్టముక్కల వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ భానుప్రసాద్, మహేష్‌గౌడ్, చిరుమర్తిరాజు, ఏకాంతగౌడ్, యాదగిరి యాదవ్, రమేష్, పరుశురాములు, భాస్కర్, ముకయ్య, డీజేరాజు, దుర్గ, దండే శ్రీను, సందీప్, వెంకటస్వామి సాగర్, శిరీష, రాఘవులు, డాన్ వెంకట్, శ్రీను, ఉపేంద్ర, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కెపిహెచ్‌బి కాలనీ.. ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నియోజకవర్గ ఇంచార్జీ బండి రమేష్ పాల్గొని సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించి సోనియాగాంధీ నిండు నూరేళ్ళు జీవించాలని ఆ భగవంతున్ని కోరారు. అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందంటే అది సోనియాగాంధీ పెట్టిన బిక్ష అని వివరించారు. బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఆరు గ్యారెంటీలను సోనియాగాంధీ ప్రవేశపెట్టిందన్నారు. నేడు ప్రజలకు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కెపిహెచ్‌బి డివిజన్‌లో శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ కేక్ కట్ చేసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కారయక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్యంశ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, టిపిసిసి కార్యదర్శి నేతి శ్యామ్ సుందర్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, పుష్పారెడ్డి, రేష్మ, కృష్ణవేణి, గోపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, రాజపుత్, మధు, మల్లికార్జునయాదవ్, నర్సింహా యాదవ్, రమేష్ ముదిరాజ్, రమేష్, సత్యనారాయణ, రాజశేకర్‌రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

చార్మినార్.. రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి అధ్యక్షులు జి.నిరంజన్ ఆధ్వర ్యంలో శనివారం చార్మినార్ వద్ద ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జి.నిరంజన్ మాట్లాడుతూ సోనియా గాంధీ దృఢ నిశ్చయం వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయ్యిందని తెలిపారు. చార్మినార్ వద్ద పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్, పులిపాటి రాజేష్ కుమార్, సయ్యద్ ముజాహుద్దీన్, శ్యామ్ రావు ముదిరాజ్, ఓం ప్రకాష్ శర్మ, మూసాకాశిం, దినేష్, అబేద్ అలీ, వదూద్, చందు, అమీర్ హాస్మీ, భాగేందర్ సింగ్, జబ్బార్, మోహన్, అస్గర్ బేగ్‌లు పాల్గొన్నారు.

సోనియా గాందీ జన్మదినోత్సవం సందర్భంగా ఒ.యూలో చీరెల పంపిణీ

తార్నాక.. సోనియూ గాందీ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు, ఓ.యూ జేఏసీ నాయకులు వలిగొండ నరసింహ్మా, నల్లా లతా విశ్వజన్, ఎన్.పద్మ యాదవ్, కొండా రెడ్డి, పల్లి శేఖర్ ఆద్వర్యంలో ఒ.యూలో పనిచేసే ఉద్యోగినులకు చీరెలను పంపిణీ చేశారు. అంతకు ముందు సోనియా గాంధీ భర్త్ డే కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60ఏండ్ల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగుల పక్షాన ఉద్యోగ నియమకాలు సకాలంలో పూర్తి చేసి, యూనివర్సిటీలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు తేజావత్ వెంకట్ నాయక్, ఈరెంటి విజయ్ మాదిగ, రవితేజ, ఈశ్వర్‌లాల్, విజయ్ నాయక్, కరణ్, నగేష్, మోహన్ నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యుదయమే ధ్యేయంగా పథకాలు ఎంతో మేలు

పాల్గొన్న సిహెచ్.గిరి, గుర్రం శంకర్, అభిషేక్ కెన్నడీ, మారిశెట్టి నర్సింగరావు, గుండు జగదీశ్ తదితరులు

చిక్కడపల్లి.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యుదయమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలు వారికి ఎంతో మేలు చేస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకులఉ వివరించారు. శనివారం గాంధీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్.గిరి, బి.రమేశ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బస్సు సర్వీసు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం శంకర్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీకింద రూ.10లక్షలు పెంచి ఎంతో మేలు చేశారన్నారు. గత ప్రభుత్వం కంటే మేలైన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వెంకటేశ్, దినేష్, రెహ్మాత్, మారిశెట్టి నర్సింగరావు, గుండు జగదీశ్, శీలం సత్యనారాయణ, ప్రఫుల్‌రాంరెడ్డి, పద్మజ, బాబ్జీ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 250 గజాల స్థలం ఇవ్వాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చీమా శ్రీనివాస్

సైఫాబాద్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం కానుకగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ఉద్యమ కారులు గెలిపించి ఇచ్చారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలిపింది. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోరం రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ కేక్‌ను కట్ చేసి పంపిణి చేసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఉద్యమ కారులకు 250 గజాల స్థలాన్ని పంపిణిచేసి పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణ జెఎసి మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌కు రాష్ట్ర ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని, అలాగే ఉద్యమకారులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. అలాగే తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌కు 'తెలంగాణ జాతిపిత'గా బిరుదు ప్రకటించాలని, సమాంధ్ర కార్పొరేట్ వర్గాల ఆధిపత్యాన్ని కొన్ని రంగాలో ్ల తగ్గించాలని, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం 'ప్రజా సంఘం'గా తెలంగాణ ఉద్యమకారుల గొంతుకగా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫోరం ప్రతినిధులు సురేందర్‌రెడ్డి, జంగా సుదర్శన్, పెరేదుల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

కాకా విగ్రహానికి నివాళులు

సైఫాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శనివారం ట్యాంక్‌బండ్ వద్దగల ప్రముఖ దళిత నేత, తెలంగాణ ఉద్యమ కారుడు, కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి (కాకా) విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కాకా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేశారని రాజగోపాల్‌రెడ్డి చెప్పారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసే ముందు తన తండ్రి విగ్రహం వద్ద అశీస్సులు తీసుకోవడం జరిగిందని చెప్పారు. చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కాకా స్ఫూర్తితో పేద ప్రజలకు సేవలు అందిస్తామన్నారు.

ఇండియన్ సిల్క్ గ్యాలరీ నాణ్యమైన వస్త్రాలకు వేదిక

ఐఏఎస్ అధికారిణి శైలజా రామయ్యర్

ప్రదర్శనలో చేనేత మగ్గంను పరిశీలిస్తున్న శైలజా రామయ్యర్

హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త: ఇండియన్ సిల్క్ గ్యాలరీ నాణ్యమైన వస్త్రాలకు వేదిక అని ఇక్కడి సిల్క్, కాటన్ చీరలు చాలా ప్రత్యేకమైనవని తెలంగాణ పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ఐఏఎస్ అధికారిణి శైలజా రామయ్యర్ అన్నారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ స్కిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్‌కు ఆమె ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు చీరలంటే అమితమైన ప్రేమ అని ,కానీ నాణ్యమైనవి నేటి కాలంలో అరుదని,కానీ ఇక్కడ చాలా ప్రత్యేకమైన చీరలు లభిస్తాయన్నారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను 80స్టాళ్లలో ఏర్పాటు చేశామని నిర్వాహాకులు వినయ్‌కుమార్, శ్రీనివాస్‌రావు తెలిపారు. చెందేరి, ఇక్కత్, బెనారస్, కొకతాకు చెందిన విభిన్న మైన చీరలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 14వరకు ఈఎగ్జిబిషన్ ఉద యం 10గంటల నుంచి రాత్రి 9గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

అడ్డగుట్ట బిఆర్ఎస్ నేత గోపాలపురం మురళీ మృతి

కంటోన్మెంట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోపాలపురం మురళీధర్ (60) శనివారం మృతి చెందాడు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. 10 యేండ్ల పాటు అడ్డగుట్ట డివిజన్ టీడిపి అధ్యక్షునిగా, అడ్డగుట్ట బిఆర్ఎస్ సీనియర్ నాయకుడిగా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడు. అదే విధంగా దక్షిణ భారత దేశంలో అతి పెద్ద మురికివాడగా పేరొందిన అడ్డగుట్ట ఆవిర్భావంలో మురళీ పాత్ర ఎంతో కీలకమైంది. అడ్డగుట్టలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలో ్ల మురళీ కీలకపాత్ర పోషించాడు. ఆయన మృతి చెందడం పట్ల అడ్డగుట్ట బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు ఏర్పడిందని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, పెండెం మనోహర్, రామస్వామి, వసంతలు తెలిపారు.

ఉద్యోగానికి వెళ్లిన యువకుడి అదృశ్యం

అడ్డగుట్ట, డిసెంబర్ 9 ప్రభాతవార్త: ఉద్యోగానికి వెళుతున్నానని చెప్పి ఇంటినుంచి బయటకు వెళ్ళిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన తుకారంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ దయాకర్ తెలిపిన వివరాల ప్రకారం... తుకారంగేట్‌కు చెందిన రోహిత్ (23) దీపికలు దంపతులు. ఈ సంవత్సరం ఆగస్టులో వీరికి ప్రేమ వివాహం జరిగింది. ఇరువురి ఇంట్లో ఒప్పుకోకపోవడంతో తుకారంగేట్‌లోని కేజీ హాస్పిటల్ సమీపంలో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. రోహిత్ రెయిన్‌బో హాస్పిటల్‌లో పని చేస్తుంటాడు. ఈనెల 5న ఉద్యోగానికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళిన రోహిత్ తిరిగి రాలేదు. భర్త ఇంటికి రాకపోవడంతో దీపిక ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ అని వచ్చింది. దీంతో తెలిసిన వారిని, బందువుల వద్ద ఆరా తీసినప్పటికి ఆచూకి తెలియకపోవడంతో శుక్రవారం దీపిక తుకారంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

ఆంగ్ల పుస్తకాల ఆవిష్కరణ

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వీక్షణం(కాలిఫోర్నియా) సాహితీ వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి, నిర్వాహక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ కె.గీత ఆంగ్ల పుస్తకం 'సెంటినరీ మూన్‌లైట్, ఇతర కవితలు, ఎట్ ది హార్ట్ ఆఫ్ సిలికాన్ వ్యాలీ(చిన్న కథలు) రెండు పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని 13న నిర్వహించబోతున్నట్లు వీక్షణం భారతదేశ ప్రతినిధి గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ వివరించారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ప్రముఖ సినీనటులు సుబ్బరాయశర్మ, మూయస్ ఇండియా చీఫ్ ఎడిటర్ ఆత్రేయ శర్మ హాజరై పుస్తకాలను ఆవిష్కరిస్తారని, వక్తలుగా ప్రముఖ కవులు, రచయితలు, అనువాదకులు వసీరా, ఎలనాగ, డాక్టర్ ఆలపాటి ట్యాగ్‌లైన్ కింగ్, శ్రీసుధ కొలచన, వి.విజయకుమార్ తదితరులు పాల్గొంటారు.

గాలిగూడలో ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న రజిత

ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా : ఎంపిటిసి

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 09,(ప్రభాతవార్త): ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆ పార్టీ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు, ఎంపిటిసి రజితవెంకటయ్య అన్నారు. శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రాయణంకార్యక్రమాన్ని ఆమె జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో ప్రారంబించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, తాలుక బిసి సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వెంకట్‌రాములు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యానారాయణరెడ్డి, సర్పంచ్‌లు బాల్‌రాజు. యాదయ్య, మహిళలు యశోద, జయమ్మ, బాలమ్మ, వరలక్ష్మీ, సత్యమ్మ, బాలమణి, చంద్రమ్మ, చెన్నమ్మ, కిష్టమ్మ, సాయమ్మ, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

మర్పల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త : మర్పల్లి మండలంలోని గురంగట్టుతాండాకు చెందిన ముడావత్ శంకర్‌నాయక్ శుక్రవారం నాడు అకస్మాత్తుగా మృతి చెందగా ఈవిషయాన్ని తెలుసుకున్న యస్.కే ఆర్ ట్రస్టు ఛైర్మన్ జిల్లాగ్రంథాలయా మాజీ ఛైర్మన్ కొండల్‌రెడ్డి,అంత్య క్రియల నిమిత్తం వారి కుటుంబానికి5 వేల రూపాయలు ఆర్థికసహాయం చేయగా శనివారం పంచలింగాల్ సర్పంచ్ సురెందర్‌రెడ్డి, గ్రామప్రజలతో కలసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయలను వారికి అందించారు ఈకార్యక్రమంలో గోవర్దన్, పాజు,పాండు, మాన్యనాయక్, శ్రీనివాస్ రవి,సంతోష్,తరాసిగ్ పాల్గొన్నారు.

మృతుడు శంకర్‌నాయక్ కుటుంబానికి మర్పల్లి జడ్పిటీసి మధుకర్ 5000 వేల రూపాయలు అంత్యక్రియలకు ఇవ్వగా సర్పంచ్ సోనిబాయి,సంతోష్, ఉప సర్పంచ్ పాండునాయక్,రమేష్‌మిత్ర, నవీన్, సర్దార్‌సింగ్‌లు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 5000వేలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏయూలో కోడింగ్ నైపుణ్యతపై అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న హెచ్ఓడీ మల్లికార్జున్‌రెడ్డి, డీన్ విజయ్‌కుమార్ తదితరులు

ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఐఈఈఈ-సిఎస్ ఆధ్వర్యంలో 'బ్లైండ్ కోడింగ్' కార్యక్రమం నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎ.మల్లికార్జున్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు తమ కోడింగ్ నైపుణ్యాలను పరిరక్షించుకోవడానికి బ్లైండ్ దోహదపడుతుందన్నారు. వివిధ విభాగాల నుంచి దాదాపు 180 మంది విద్యార్థులు ఈకార్యక్రమం కోసం నమోదు చేసుకున్నారు. ఫ్యాకల్టీ సమన్వయకర్త డాక్టర్ తృప్తి, విద్యార్థి సమన్వయకర్త ఐశ్వర్య, కార్తీక్‌రావు, డీన్ వి.విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొనా న్నరు. ఈవెంట్ విజేతగా సీఎస్ఈ నుంచి కె.శ్రేయరెడ్డి కాగా ఏఐ నుంచి బి.కీర్తన రన్నరప్‌గా నిలిచారు. ఈసందర్భంగా విజేతను అభినందించారు.

దివ్యాంగులకు బస్సు పాసులు పంపిణీ

దివ్యాంగులకు బస్సుపాసులు అందజేస్తున్న సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి

యాచారం డిసెంబరు9,ప్రభాతవార్త : యాచారం మండలం కుర్మిద్ద గ్రామంలో 40మంది దివ్యంగులకు సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి తన సొంత నిధులతో దివ్యాంగులకు బస్సు పాసులు పంపిణీ చేశాతరు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం తన సొంత నిధులతో దివ్యాంగులకు ఉచిత బస్ పాసులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పదవులు ఉన్నా లేకున్నా గ్రామ ప్రజలకు తన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్,సముద్రాల ప్రవీణ్ యాదవ్,పంది అంజి,ఎడ్ల సత్యనారాయణ,కన్న చారి,మల్కాపురం శివశంకర్,పోలోజు కృష్ణయ్య చారి,కారోబార్ జాన్ పాల్గొన్నారు.

ఇగ్నైట్ అల్గోరిథం ప్లాష్ పోటీలో విద్యార్థుల విజయం

గెలుపొందిన విద్యార్థులు అభినందిస్తున్న ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు

యాచారం డిసెంబరు9,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళశాల శంషాబాద్ విద్యార్థులు సరూర్‌నగర్‌లోని జరిగిన ఇగ్నైట్ ఆల్గో రిథమ్ ప్లాష్ పోటీలలో విజయం సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ యాదయ్య మాట్లాడుతూ...ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎల్ హనుక్ సెల్ఫ్ బి పోటీలో స్థాయి మొదటి బహుమతి,డి శివ స్వామి 8వ తరగతి హిందీ డిబేట్లో మొదటి బహుమతి, ఆర్ట్ పోటీలో ప్లాష్ విద్యార్థి రాకేష్ మొదటి బహుమతి,రిషికేష్ రెండో బహుమతి గెలిపొందినట్లు తెలిపారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

సిహెచ్‌గూడలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలలో పాల్గొన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు

కోట్‌పల్లి మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,

సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగ కేక్ కట్ చేస్తున్న ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు

సోనియాగాంధీ జన్మదిన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కులకచర్ల

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

కొత్తూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : పాలకుడిగా కాకుండా నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రమిచ్చిన సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కొత్తూర్ మండల కేంద్రంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గంలోని అని నవర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నా గెలుపుకు ఆహర్నిశలు కష్టించి పనిచేసిన నియోజకవర్గంలోని కాంగ్రెస పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎం.శ్యాంసుందర్‌రెడ్డి,జె. సుదర్శన్‌గౌడ్, ఏనుగు జనార్దన్‌రెడ్డి, వీరమోని దేవేందర్, కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కె.సురేందర్, జెనిగ జగన్, అంబటి ప్రభాకర్, అక్కివానిగూడ రాజు, సుఖేందర్‌రెడ్డి, చిల్కమర్రి నర్సింలు, ప్రవీణ్, వీరప్రతాప్, అప్పారెడ్డిగూడ మల్లేష్, కొత్తూర్ జంగయ్య, తడకల జంగయ్య తదితరులు ఉన్నారు.

స్వీట్లు తినిపించుకుంటున్న ఎమ్మెల్యే నాయకులు

వృద్ధులకు పండ్లు పంపిణీ చేసారు. మంచాల పిఎసిఎస్ డైరక్టర్ వెదిరె హన్మంత్ రెడ్డి, మాజి సర్పంచ్ సుంకరి పాండు గౌడ్, నాయకులు బుగ్గరాములు, శ్రీనివాస్, వెంకటేష్, చంద్రయ్య, మాదగోని జంగయ్య ఉన్నారు.

న్నారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,వెంకటయ్య గౌడ్,సాయి,రాంమోహన్ శర్మ, యాదయ్య,ఉమాపతి రెడ్డి,మాసయ్య, లింగం, చె

కందుకూరులో..

కందుకూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధి రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని విశ్వాసానికి మారుపేరుగా ఉండే తెలంగాణ ప్రజలు అరుణం తీర్చుకోవడం అదృష్టంగా బావించాలని అని జెడ్పి మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధి 78 వ పుట్టినరోజు పుర్కరించుకుని కందుకూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ క్రిష్నానాయక్ అద్వర్యంలో సోని యాగాంది జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మండలకేంద్రం చౌరస్తాలో సోనియాగాంధి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్‌చేశారు. పిఎసిఎస్ మాజీ చేర్మెన్ ఎస్ మల్లేష్, మాజీ ఎంపిటిసి సరికొండపాండు. అందుగుల సత్యనారాయణ, రాణాప్రతాప్‌రెడ్డి, జగన్, నరసింహ్మాచారి, మండల పరిషత్ కోఅప్షన్‌మెంబర్ సులేమాన్, ఎగ్గిడి క్రిష్ణ, సిద్దేశ్వర్‌గౌడ్, అంజనేయులు, అఫ్జల్, వీరారెడ్డి, సుదాకర్‌రెడ్డి, బాబు, రాంరెడ్డి, వెంకటనారాయన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్, గంగాదర్‌రెడ్డి, రవీందర్, మల్లయ్య, మదన్‌పాల్‌రెడ్డి, వెంకటేష్, నర్సింహ్మ, దేవేందర్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి డిసెంబరు9,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లీ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ

మాడుగులలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

కేక్ కోసి సంబురాలను జరుపుకుంటున్న కాంగ్రేస్ నాయకులు

కేక్ కట్ చేసి సోనియా జన్మదిన వేడుకలు చేసుకుంటున్న నాయకులు

మేడ్చల్‌లో రక్తదానం చేస్తున్న యువకులు

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్, డిసెంబర్ 9, (ప్రభాతవార్త) : 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నేరవేర్చి తెలంగాణ ప్రధాతగా నిలిచిన సోనియమ్మ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం సోనియగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మొదటగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బీద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తరువాత పట్టణ ముఖ్య కూడలీలోని అంబేద్కర్ విగ్రహానికి, ఎంపీడీఓ కార్యాల యం ముందు ఉన్న ప్రొపెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడలో..

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 9,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆద్వర్యంలో మండల కేంద్రంలోని ముఖ్య కూడలీలో కెక్ కట్ చేసి కొకరికోకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలుక బిసి సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వెంకట్‌రాములు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యానారాయణరెడ్డి, ఎంపిటిసిలు రజిత వెంటకయ్య, అబ్ర మ్మ, సర్పంచ్‌లు బాల్‌రాజు. యాదయ్య, నాయకులు అంజనేయులు, రవి, వేణుగోపాల్, ధామోదర్,

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు

మాడ్గులలో..

మాడ్గుల,డిసెంబర్09,ప్రభాతవార్త: తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్,కొల్కులపల్లి ఎంపిటీసీ సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు.మాడ్గుల ఇందిరాగాంధీ సెంటర్‌లో పోనియా గాంధీ 78వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు జడ్పీటీసీ సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి,మాజీ ఎంపీపీ జంగయ్య, సూదిని కొండల్‌రెడ్డి,ఏర్పుల తిర్పతయ్య,కనగంటి కొండల్‌రెడ్డి, ఓంప్రకాశ్‌రెడ్డి,ఉప సర్పంచ్ మిద్దె రాములు, యువజన కాంగ్రెస్ నాయకులు ధళపతిగౌడ్,అంజయ్య, శేకర్,భాస్కర్,శివ,హుస్సే న్ తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల, డిసెంబర్ 9, ప్రభాతవార్త; సోనియాగాంధి అండతో తెలంగాణ రాష్రాన్ని అభివృద్దిలోకి తీసుకువస్తామని డిసిసి ఉపాద్యక్షుడు బొలుసని భీంరెడ్డి,మండల

న్నయ్య, రషీద్,సత్య కుమార్,శ్రీను,రవి, వెంకటేష్, చాకల్‌పల్లి శేఖర్,వినయ్,నరేష్,గోపాల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం డిసెంబరు9,ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ అధ్యక్షతన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు యాచారం మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రెడు ,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్ కుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు లిక్కి పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు ,బిసి సెల్ మండల అధ్యక్షుడు వరికుప్పల తిరుమల్లేష్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ రాజేందర్,బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ శివలింగ చారి,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇబ్రహీం, మండల అధ్యక్షుడు అఖిల్ ఖాన్,మాజీ సర్పంచ్

కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,కిషన్ సెల రాష్ట్ర నాయకుడు మోహన్ రెడినడ,ఎంపిటిసి అంబాజీ, సీనియర్ నాయకులు డేవిడ్,మాజీ ఎంపిటిసి రఘురాములు,సర్పంచ్‌లు శ్యాంసుందర్ రెడ్డి,హరి మోహన్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,నరేందర్ కడమోని శ్రీశైలం యాదవ్,రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్,డిసెంబరు 09 ప్రభాతవార్త : కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో మనకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన మన తెలంగాణ తల్లి సోనియాగాంధి పుట్టిన రోజును పురస్కరించుకుని స్వరాష్ట్ర ప్రకటనలో తెలంగాణలో జరిగిన చారిత్రాత్మక రోజున సోనియాగాంధి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచారు. డిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా, సేవాలాల్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్‌నాయక్, నాయకులు మల్లయ్య, మల్లేష్, సత్యం యాదవ్, వేణు పంతులు, భాస్కర్‌రెడ్డి, మహేష్, శ్రీను, అశోక్, సేవ్యానాయక్, క్యామరాజేష్, కిషన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్, ఎన్ఎస్‌యుఐ షాబుద్దిన్, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, ఇమ్రాన్‌బాబా, శ్రీకాంత్, మణికిరణ్, వంశీ, మహేష్, రామకృష్ణ, తులసిరామ్ రమేష్, శ్రీను, లక్ష్మణ్, శ్రీశైలం, జంగయ్య, చందోజీ, సిత్య, అశోక్ పాల్గొన్నారు.

సోనియాగాంధీ, రేవంత్‌రెడ్డిలకు పాలాభిషేకం

ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో శనివారం తెలంగాణా ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేక ం

కేక్ చేసి వేడుకలు చేసుకుంటున్న నాయకులు

మండల కేంద్రంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మంగ్యానాయక్, చందునాయక్, ఎల్లేశ్వర్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

కోట్‌పల్లిలో..

కోట్‌పల్లి,డిసెంబరు 09, ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియామ్మ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ అన్సారీ, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి పి,నర్సింహరెడ్డి, కోట్‌పల్లి సర్పంచు నక్కల విజయలక్ష్మి, మాజీ జెట్పీటీసీ అంజయ్య, నాయకులు నక్కల బందయ్య, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షులు శ్రీనివాస్‌ముదిరాజ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, బందయ్య, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ రుణం తీర్చుకుంటాం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ రుణం తీర్చుకుంటామని ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఆరుట్ల గ్రామ పరిధిలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి

పార్టి అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు.శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో సోనియాగాంధి 78వ జన్మదినం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. బ్లాక్‌బి అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, యువ నాయకుడు కుమ్మరి స్వామి,అంతారం శివరాములు, రవి నాయక్,కర్రె వినోద్‌కుమార్ వార్డు మెంబర్ మోత్కూరి వెంకటేష్,కాంగ్రెస్ పార్టి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకునేదే కాంగ్రెస్

బంట్వారం,డిసెంబర్ 05 (ప్రభాతవార్త) : చరిత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకునేదే కాంగ్రెస్ పార్టీ అని మండల పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశం పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో జాతీయ కాంగ్రెస్ అదినేత్రీ పోనియగాంధీ జన్మదిన వేడుకలను కేక్ కోసి సంబురాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వివిద గ్రామాల సర్పంచ్‌లు మాల మొగులయ్య, ఎంపీపీ ప్రభాకర్, పంది వెంకటయ్య, అలంపల్లి శ్రీనివాస్, బర్కత్‌పల్లి నర్సిములు, తౌఫీక్, నర్సింహ్మరెడ్డి, హరిశ్వర్‌రెడ్డి, చిన్న, పి. యాదగిరి పాల్గొన్నారు.

చౌడపూర్‌లో..

చౌడపూర్ డిసెంబరు9,ప్రభాతవార్త : శనివారం యూపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకు

వెంకటయ్య, సీనియర్ నాయకులు పాషా బాయ్,యూత్ నాయకులు గణేష్,కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రామలింగం, నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో రక్తదాన శిబిరం

మేడ్చల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త ః కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మేడ్చల్‌లో రక్తదాన శిభిరాన్ని నిర్వయించారు. పట్టణ కాంగ్రెస్ యువజన మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్, అనిల్ కుమార్, శ్యాం కుమార్ ఆధ్వర్యంలో నిర్వయించిన ఈ కార్యక్రమంలో 100 మంది దాతలు పాల్గొని రక్తదానం చేశారు. మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ చాపరాజు, మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, అడహక్ కమిటీ కన్వీనర్ యూసుఫ్ ఖాన్, బిపిటి రాజు, నాగభూషణం, శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు మల్లేష్ గౌడ్, నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

ఆదిభట్లలో..

ఆదిభట్ల డిసెంబరు9,ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీ కేంద్రంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల కల సహకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత మన తెలంగాణ తల్లి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి వేడుకల జరుపుకున్నారు. అనంతరం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఈసి శేఖర్ గౌడ్,శ్రావణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

చేశారు. ఎన్ఎ ఫ్‌సీనగర్ సీ1 జంక్షన్‌లో ఎఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ 77వ జన్మదినం సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డితో పాటు నాయకులు సోనియాగాంధీతో పాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డిల చిత్రపటాలకు క్షీరాబిషేకం చేశారు. మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేష్, మాజీ ఎంపిటీసీ జంపాల రమేష్, మాజీ ఉపసర్పంచ్ చల్లా శోభారాణి, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బొక్క జంగారెడ్డి, విబి.వెంకట్‌నారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఎన్ఎస్‌యుఐ మేడ్చల్ అధ్యక్షులు చందుపట్ల సాయిచరణ్‌రెడ్డి, శ్రీబాలాజీదేవస్థానం మాజీ డైరక్టర్ బొక్క ఆనంద్‌రెడ్డి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, రాములునాయక్, బొక్క సుధాకర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మల్లేశ యాదవ్, ఫణి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌సీనగర్‌లో కేక్‌కట్ చేస్తున్న కౌన్సిలర్ సంగీతరెడ్డి తదితరులు

ఎన్ఎఫ్‌సీనగర్‌లో కమ్యూనిటీహాలుకు భూమిపూజ చేస్తున్న కౌన్సిలర్

కమ్యూనిటీ మండపాల నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ 1వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్‌లోని పార్కు స్థలంలో కమ్యూనిటీహాలు నిర్మాణ పనులకు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కాలనీ బి1 పార్కు స్థలంలో మల్టిపర్పస్ అవసరాలకు వినియోగించుకునేందుకు మండపం కోసం భూమిపూజ చేశారు. 5 లక్షల రుపాయలతో ఇక్కడ గణపతి, దుర్గామాత మండపాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు మండపం ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే మల్లారెడ్డి, సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ భద్రారెడ్డిలు 2 లక్షలు విరాళంగా ఇవ్వగా ఏకాదశి సందర్భంగా మండపాలకు భూమిపూజ గావించారు. కౌన్సిలర్‌తో పాటు బి1, సీ1 కాలనీ వాసులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై ఫిట్స్‌తో వ్యక్తి మృతి

ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: భార్య విడిచి వెళ్లిపోవడంతో ఓవ్యక్తి మద్యానికి బానిస కాగా ఫిట్స్‌రావడంతో మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని రైల్వేక్వార్టర్స్ టూల్స్‌బాక్స్ వద్ద ఓ వ్యక్తి చనిపోయి ఉన్నాడని ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ అశోక్, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా 32 సంవత్సరాలు కల్గిన వ్యక్తి చనిపోయి ఉండగా అతని వద్ద ఉన్న ఆధారాలను సేకరించారు. మృతుడు బండారి శ్రీనుగా గుర్తించిన పోలీసులు వెంటనే అతని తల్లి బండారి అండాలుకి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అనంతరం శవ పంచనామా నిర్వహించి శవాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు శ్రీనుకు 16 సంవత్సరాల క్రింతం వివాహం కాగా ఘట్‌కేసర్, కుశాయిగూడ, జవహర్‌నగర్ ప్రాంతాల్లో భార్యతో కలిసి నివసిస్తూ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడని తెలిపారు. కాగా గత 15 రోజుల క్రితం అతని భార్య తనకు చెప్పకుండా తల్లిగారింటికి వెళ్లిపోవడంతో మనస్థాపం చెందాడు. నిత్యం మద్యం తాగుతూ ఎక్కడెక్కడో తిరుగుతుండేవాడని ఐదు రోజుల క్రితం ఇంటి నుంచి బయలుదేరి తిరిగి రాలేదని కూతురు తల్లి కుశాయిగూడ, జవహర్‌నగర్, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో వెతుకుతున్నారని తెలిపారు. ఐదు రోజులుగా ఘట్‌కేసర్‌లో మద్యం తాగుతూ తిరుగుతూ రైల్వేస్టేషన్ వెనుక ఉన్న క్వార్టర్స్‌లో ప్రక్కన చెట్టు కింద పడుకునేవాడని చుట్టుపక్కన వాళ్లు అంటున్నారని తెలిపారు. శనివారం మధ్యాహ్నం శ్రీనుకు ఫిట్స్‌కు రావడంతో చనిపోయినట్లు తెలుస్తుందని మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తంగా గాంధీ ఆసుపత్రికి తరలించి తల్లి బండారి అండాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

మానవసేవయే మాధవసేవ..

రేగడిదోస్వాడలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

షాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : మానవసేవయే మాధవసేవ అని రేగడిదోస్వాడ సర్పంచ్ రాములు అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి సహకారంతో వెల స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 237మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 41మందికి ఆపరేషన్ కోసం గుర్తించారు. వారిని సోమవారం ప్రత్యేక బస్సులో తీసుకెళ్లి ఫ్రీగా ఆపరేషన్ చేస్తారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మానవసేవయే మాధవసేవగా భావించి సమాజంలో కొంతమేర సేవదృక్పథం అలవర్చుకోవాలన్నారు. సేవ చేయడంలో సంతృప్తి కలుగుతుందన్నారు. పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పోరేట్ అసుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. దాతలు ముందుకు వచ్చి వైద్య సేవలు చేయాలన్నారు. పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి అవకాశాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వెల్స్పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్ట్ మేనేజర్ భద్రయ్య, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యతోనే అన్ని రంగాల్లో రాణిస్తారు

షాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : విద్యతోనే ప్రతి ఒక్కరు అన్ని రంగాల్లో రాణిస్తారని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ అన్నారు. ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా అంతర్జాతీయ ప్రచారోద్యమంలో భాగంగా శనివారం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో, మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట, చేవెళ్ల మండలంలోని గుండాల, చన్‌వెల్లి ఉన్నత పాఠశాల, జూనియర్, సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....విద్యార్థులు పేదరికానికి నిర్మూలించడానికి విద్యను ఆయుధంగా మలుచుకుని ఉన్నతంగా చదువుకోవాలన్నారు. దళిత స్త్రీ శక్తి నాయకురాలు రేణుక, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన బిడ్డకు న్యాయం జరగాలి

హత్యయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

షాద్‌నగర్, డిసెంబర్ 9, (ప్రభాతవార్త) : గిరిజన బిడ్డ అయిన శ్రీనునాయక్‌పై హత్యయత్న ప్రయత్నం జరిగి నెలలు గడుస్తున్న పోలీసులు పట్టించుకోకపోవడం బాధకరమైన విషయంమని, తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని గిరిజన సంఘాల నాయకులు ఆరోపించారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఓ హోటల్ సమావేశ హాల్‌లో సేవదళ్ సేన, లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన సేవ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, ఎల్‌హెచ్‌పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్ మహిళ తదితర సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గిరిజన బిడ్డపై నవంబర్ 17న హత్యయత్నం జరిగితే ఇంత వరకు కేసును ఎందుకు పట్టించుకోవడం లేదంటూ షాద్‌నగర్ పోలీసుల తీరును వారు తప్పు పట్టారు. హత్యయత్నం చేసిన నిందితులు దర్జాగా రోడ్లపై తీరుతున్నారని వారిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావు ఇస్తున్నాయని వారు సందేహాలు వ్యక్తం చేశారు. శ్రీనునాయక్‌పై హత్య ప్రయత్నానికి ప్రధాన సూత్రదారి మహేందర్, అతని వెనుక ఉన్న సీఐ జములప్పలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వారు పోలీసులను నిలదీశారు. కేసు విషయమై శనివారం షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామిని కలిసి నిందితులపై, జడ్చర్ల సీఐ జములప్పపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశామని, అందుకు ఏసీపీ స్పందిస్తు సీఐని అరెస్టు చేసి విచారణ చేసే అధికారం తమకు లేదని కేసును త్వరగా చేదించడానికి ఎస్వోటీని ఏర్పాటు చేశామని ఆయన వివరించారని సంఘాల నాయకులు మీడియాకు వివరించారు. ఎస్వోటీని ఏర్పాటు చేస్తే ఎక్కడ ఉన్న కేసును త్వరగా చేదిస్తారని, ఇంత కాలయాపన చేయారని ఇది తమను మభ్యపెట్టడానికే చేస్తున్నారని వారు ఆరోపించారు.

సీఎం రేవంత్‌రెడ్డిపై.. కల్వకుర్తి ప్రజలు కోటి ఆశలు

కూతవేటు దూరంలో ఉన్నా అభివృద్ధి శూన్యం

ఉన్నత విద్యా సంస్థలు, ఉపాధి పరిశ్రమలపై ఆశలు

ఆమనగల్లు, డిసెంబర్ 9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా పదవిబాధ్యతలు స్వీకరించడంతో కల్వకుర్తి ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. మొట్టమొదటిసారి తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి రాష్ట్రంలోనే అత్యున్నతమైన పదవిని అధిరోహించడాన్ని పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారు. తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం అందరిలో ఎంతో ఉత్సాహాన్ని రేకెత్తిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డితో తమకున్న బంధాలు, పరిచయాలు పంచుకుంటూ ఉబ్బితబ్బిబవుతున్నారు. ఆయన కలిసి ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కల్వకుర్తి నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి రేవంత్‌రెడ్డిది స్వగ్రామం. ఆయన బాల్యం, విద్య, రాజకీయ ఓనమాలు కల్వకుర్తి నియోజకవర్గంతో ముడిపడి ఉన్నాయి. దీంతో ఆయనతో ముఖ పరిచయాలు అనేక మందికి ఉన్నాయి. జడ్పీటీసీ ప్రస్థానం నుండి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, రాష్ట్ర రాజకీయ రంగంలో అత్యంత క్రియాశీలకంగా మారి బీజి లైఫ్ గడుపుతున్నా, రేవంత్‌రెడ్డి మాత్రం నేటికి ఆయన ప్రతి దసరా పండుగకు స్వగ్రామం కొండారెడ్డిపల్లి గ్రామం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. స్వగ్రామానికి వచ్చిపోయే క్రమంలో కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు, కడ్తాల మండలాల్లో ఉన్న స్నేహితులతో కొంతసేపు సమయాన్ని కేటాయించడం పరిపాటిగా రేవంత్‌రెడ్డి సాగిస్తుంటారు. డిసెంబర్ 3న వెలువడిన తెలంగాణ ఎన్నికల ఫలితాలలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆరోజు నుండి అతనితో ఉన్న పరిచయస్తులు పాత జ్ఞాపకాలతో నెమరువేసుకుంటూ మురిసిపోతున్నారు. ఆయనను కలిసేందుకు ప్రణాళికలు వేసుకుంటూ ఉవ్విళూరుతున్నారు. గతవారం రోజుల నుండి కల్వకుర్తి నియోజకవర్గం మొత్తం సీఎం రేవంత్‌రెడ్డి నామస్మరణతో ఊగిపోతుంది.

కోటి ఆశలు.

కల్వకుర్తి ప్రాంతానికి చెందిన వ్యక్తి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవిబాధ్యతలు స్వీకరించడంతో కల్వకుర్తి ప్రజలు ఈప్రాంత అభివృద్ధిపై కోటి ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్నా నగరానికి తగ్గ అభివృద్ధిని కల్వకుర్తి సాధించలేకపోయింది. దీంతో ఇదే ప్రాంతానికి చెందిన వ్యక్తి సీఎం పీఠాన్ని అధిరోహించడంతో అభివృద్ధి పదం నాలుకపై నాట్యమాడుతుంది. కల్వకుర్తి నియోజకవర్గంలో అనేక సుధీర్ఘ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా దశాబ్దాల కాలంగా పూర్తికానీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మొదటగా నిలు స్తుంది. గత ప్రభుత్వంలో కొంత పనులు జరిగినా చివరి దశలో ఉన్న పనులు ముందుకు సాగడంలేదు. పెండింగ్ బిల్లుల కోసం ఏళ్ళ తరబడిగా రైతులు నిరీక్షిస్తున్నారు. పూర్తిస్థాయిలో సాగునీరు అందటంలేదనేది ప్రధాన ఆరోపణలు. అలాగే హైదరాబాద్ నగరం మూడు దిక్కుల వందల కిలోమీటర్ల పొడవున విస్తరించి పట్టణాభివృద్దిని సాధించింది. షాపింగ్ మాల్స్, కార్పోరేట్ ఆసుపత్రులు, వినోదాల కేంద్రాలు ఏర్పాటు చేసి ఎటూ చూసినా హైదరాబాద్‌లా కనిపిస్తుంది. కానీ నగరానికి దక్షిణం వైపు వంద కిలోమీటర్ల లోపునే ఉన్న మహేశ్వరం, కల్వకుర్తి నియోజకవర్గాలు నగరాభివృద్ధికి ఏమాత్రం అనుగుణంగా పొందలేకపోయాయి. హైదరాబాద్‌కు దగ్గరగా ఉన్న కందు కూరు, కడ్తాల, ఆమనగల్లు, వెల్దండ, కల్వకుర్తి, తలకొండపల్లి, మాడ్గుల మండలాలు అభివృద్దిలో నేటికి వెనుకబడే ఉన్నాయి. రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్నా ఇవీ నేటికి గ్రామీణ వాతావరణాలే కనిపిస్తుంటాయి. హైదరాబాద్-కల్వకుర్తి రహదారి వైపు ఉపాధినిచ్చే పరిశ్రమలు, ఐటీ పార్కులు, ఉన్నత విద్యా సంస్థలు, ఇంజనీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, మెడికల్ కాలేజీలు, రైలు మార్గాలు, వినోదాలు, ఆటవిడుపు కేంద్రాలు రావాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఏళ్ళ తరబడిగా పెండింగ్‌లో ఉన్న అనేకాభివృద్ది పనులు సీఎం రేవంత్ ప్రభుత్వ హయాంలో వెంటనే పూర్తి అవుతాయనే భావన ప్రజలలో నెలకొన్నది. గత ముఖ్యమంత్రులు వారి వారి ప్రాంతాలను కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పరుచుకున్నారని, సిరిసిళ్ళ, గజ్వెల్, సిద్దిపేట, కుప్పం, పులివెందుల ప్రాంతాలను ప్రజలు ఉదహరిస్తున్నారు. అలాగే రేవంత్ పుట్టిన గడ్డ కల్వకుర్తి నియోజకవర్గాన్ని కూడా ముఖ్యమంత్రి హోదాలో అభివృద్ధి పరుస్తారనే ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి సీఎంగా పగ్గాలు చేపట్టడంతో కల్వకుర్తి నియోజకవర్గం హాట్ టాపిక్‌గా మారింది. కొత్త ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాలనపై కల్వకుర్తి ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

కల్వకుర్తి నియోజకవర్గ చిత్రపటం

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మల్‌రెడ్డి రంగారెడ్డికి అభినందనల వెల్లువ

ఆదిభట్ల డిసెంబరు9,ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం నియోజవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీ గల కొంగరకలాన్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు శనివారం మల్ రెడ్డి రంగారెడ్డి నివాసంలో కలిసి అభినందనలు చెప్పారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మల్‌రెడ్డి రంగారెడ్డితోనే అభివృద్ధి జరుగుతుందని దీనికి మనం అందరం సహకారం అందించాలని తెలిపారు.రంగారెడ్డి మాట్లాడుతూ....నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపుకుంటూ నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలో నెంబర్‌వన్ స్థానానికి తీసుకొస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కొంగరకలాన్ కాంగ్రెస్ కార్యకర్తలు దండిగా తిరుమల్లేష్ యాదవ్,జిల్లా యువజన కాంగ్రెస్ సెక్యూరిటీ దండిగ చక్రి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

కరోనాతో బంధు అయిన బస్సులను నడపాలి

యాచారం డిసెంబరు9,ప్రభాతవార్త : కరోనా సమయంలో బందు అయిన బస్సులను పునర్ధరించాలని స్వచ్ఛంద సేవకర్త రవీందర్ గుప్తా తెలిపారు.శనివాయం యాచారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కల్వకుర్తి నుంచి ఆమనగల్ మాల్,మేడిపల్లి హైదరాబాద్ ముద్వేని,మాల్ నుంచి మేడిపల్లి ఆమనగల్ బస్సులు పునర్ ప్రారంభించాలన్నారు.గతంలో రవాణా చేయబడిన బస్సులను తిరిగి ప్రారంభించాలని ప్రజలకు మేలు కలిగేలా చూడాలని ముఖ్యంగా మహిళ ఉచిత బస్సు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.అప్పు మహిళకు మేలు ప్రజలకు సౌకర్యం ఉంటుందని పలేచెల్క తండా సర్పంచ్ లోక్యా నాయక్ అన్నారు. కల్వకుర్తి డిఎం శ్రీకాంత్,సిఐ శ్వేతాను కలిసి వినతిపత్రం అందజేశారు.బస్సులు పునఃప్రారంభించాలని తెలియజేయడం జరిగిందన్నారు. మాజీ ఉప సర్పంచ్ దీపాల్ నాయక్,కడ్తాల్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్,పిఆర్‌జి ఫౌండేషన్ అధ్యక్షుడు రవీందర్ గుప్తా ఉన్నారు.

ప్రజా పాలన ప్రారంభమైంది

ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం

మహిళలతో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, డిసెంబర్ 9, (ప్రభాతవార్త) : కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా పాలన అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు రెండు పథకాలను ప్రారంభించి నిరుపించారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాం కల్పిస్తు ప్రభుత్వం ప్రారంభించిన పథకాన్ని షాద్‌నగర్ బస్టాండ్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు తదితరులతో కలిసి శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రామేశ్వరం వరకు బస్సులో ప్రయాణం చేసి రామేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్షను నిరవేర్చుతు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవడానికి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రారంభించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రావణ్‌రెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంకగౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్యయాదవ్, సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

మేడ్చల్ బస్ డిపోలో కేక్ కట్ చేసి మహిళల ఉచిత ప్రయాణ సౌకర్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కేక్ కట్ చేసి ఉచిత ప్రయాణ సౌకర్య కార్యక్రమం ప్రారంభం

మేడ్చల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని మేడ్చల్ బస్ డిపోలో అధికారులు అట్టహసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సువర్ణ రాణి, లెక్చరర్ సుమంగళి డిపోలో కేక్ కట్ చేసి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. మహిళల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్పిస్తున్న ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు కోరారు. బస్సుల్లో ప్రయాణించే మహిళలు ఆధార్ కార్డును తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బస్ డిపో మేనేజర్ సుధాకర్, ఆర్ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ స్వాతి, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహలత, ఆర్టీసీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు బస్సుల్లో 'ఫ్రీ' జర్నీ

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించడానికి ఇబ్రహీంపట్నం డిపోకి ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక అధికారిని, టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ప్రెన్సిపాల్ జానకి, డిపో మేనేజర్ వెంకటనర్సప్పతో కలిసి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు లాంఛనంగా ప్రారంభించారు. మహళా ప్రయాణికులకు మహాలక్ష్మి పథకానికి సంబంధించి నమూన టికెట్ జిరాక్స్‌ను అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మహిళలకు స్వీట్లు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, కౌన్సిలర్ ఆకుల మమత ఆనంద్,బర్ల మంగ జగదీశ్వర్, ఏ బ్లాక్ అధ్యక్షురాలు సుబ్బూరు మల్లిక, మహిళా మండల్ పార్టీ అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, నాయకులు సోప్పరి రవికుమార్, పెద్దగారి శ్రీకాంత్, కొంకాని విజయ్ కుమార్, ఫిరోజ్, ఇమ్రాన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వం...ప్రజా ప్రభుత్వం

తలకొండపల్లి డిసెంబరు9,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా స్థానిక బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిన్నాళ్ల దామోదర్,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,గాదె రేణురెడ్డి,మట్ట అంజయ్య,ఏదుల మచ్చేందర్, నరహరి,ముత్యాలు,అర్థం విజయ,కానుగుల మమత,గౌసియా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ఇబ్రహీంపట్నం బస్ డిపోలో బస్సును ప్రారంభించిన ప్రత్యేక అధికారిని జానకిని శాలువాతో సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొంకాని విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



మహిళకు ఉచిత బస్సు టిక్కెట్టు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్,డిసెంబర్ 09, ప్రభాతవార్త: ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగం పకడ్బందీగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. శనివారం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి (మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం), చేయూత (రాజీవ్ ఆరోగ్యశ్రీ) రెండు పథకాలను జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య, రవాణా శాఖ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి (ఉచిత టికెట్) పథకాల గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణలోని మహిళలు, విద్యార్థినిలు, ట్రాన్స్ జెండర్లకు వయసుతో సంబంధం లేకుండా రాష్ట్ర పరిధిలో ఎక్కడికైనా ఉచితంగా బస్సు ప్రయాణం చేసేందుకు అవకాశం ప్రభుత్వం కల్పిం చిందన్నారు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, పట్టణ ప్రాంతాల్లో ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. మహిళలకు పెద్దపీట వేసి మహిళా సాధికారతకు ఈ పథకం ఎంతగానో ఉపయో గపడుతుందని కలెక్టర్ తెలిపారు. పేదలందరికీ ఉచిత కార్పోరేట్ వైద్యం అందించేందుకు చేయుత పథకం ద్వారా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయల సంవత్సరానికి వైద్య ఆరోగ్య సహాయం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపా రు. ఆరోగ్య తెలంగాణ దిశగా అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రిలో తక్షణమే అమలు చేయడం జరుగు తుందని కలెక్టర్ వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయుట పథకాన్ని అమలు చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మేమున్నాము అనే భరోసా ద్వారా ఆరోగ్యశ్రీ కింద 1672 రోగాలకు వైద్య సహాయం అందజేస్తున్న దృష్ట్యా, ప్రజల్లో ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు వారి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఆస్తులను అమ్ముకోకుండా బాధ్యత తీసుకోవలసిన అవసరం మన అందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్, డిసిహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, సిడిఆర్ఎంఓ సుధాకర్ షిండే, జిసిహెచ్ సూపరింటెండెంట్ రామచంద్రయ్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఇన్చార్జి వీరేశం, ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ రాజు, డిపో మేనేజర్ బాక్సినాయక్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి, మహిళా సంఘం నాయకురాలు రత్నమ్మ లతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు, పాత్రికేయులు, ప్రయాణికులతో పాటు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ లు వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొత్తగడి వరకు బస్సులో ప్రయాణం చేశారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

వికారాబాద్,డిసెంబర్ 09, ప్రభాతవార్త: ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు స్వీట్ లు పంచుకున్నారు. వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బిల్లపాటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తెచ్చి సోనియాగాంధీకి పుట్టినరోజు కానుక అందించరని అన్నారు. సీనియర్ నాయకులు రత్నారెడ్డి, రామచంద్ర రెడ్డి, ఎర్రవల్లి జఫర్, కౌన్సిలర్లు మురళి వేణుగోపాల్ రెడ్డి, రెడ్యానాయక్, ఆసిఫ్, శ్రీనివాస్ ముదిరాజ్,, లక్ష్మణ్, మల్లేశం,ముత్తార్‌షరీఫ్, దోమ. శ్రీధర్, కృష్ణ, మల్లికార్జున గౌడ్, మల్లయ్య, రవీందర్, రహీం, విజయ్, యాదగిరి, నరేందర్, రజినీకాంత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ: మహేశ్‌గౌడ్

ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఘనాపూర్‌లో శనివారం ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డిలు విచ్చేసి కేక్‌కట్ చేసి అందరికి తినిపించారు. ఈసందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీల పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల భీమా పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు నానావత్ రూప్‌సింగ్‌నాయక్, వేముల మమతగౌడ్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, వార్డుసభ్యులు చిలుగూరి భాస్కర్, కోఆప్షన్ సభ్యులు నానావత్ సురేశ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు వేముల లక్ష్మయ్యగౌడ్, వేముల శంకర్‌గౌడ్, మేడ్చల్ బిబ్లాక్ మహిళ అధ్యక్షులు బర్ల అనిత, మండల అధ్యక్షురాలు పైళ్ల లత, జిల్లా ఎన్ఎస్‌యుఐ కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిలక్ష్మి పథకం ప్రారంభం..ఉచిత ప్రయాణం

ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్‌లో శనివారం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని హైకోర్టు న్యాయవాది మమత ప్రమోద్ ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇవ్వగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించగా ఘట్‌కేసర్‌లో హైకోర్టు న్యాయవాది మమత, ఆర్టీసీ అధికారులు ఉచిత ప్రయాణాన్ని అందుబాటులోకి తెచ్చారు. సిటి, సబర్బన్, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రోఎక్స్‌ప్రెస్ బస్సులో మహిళలకు గుర్తింపు కార్డు కల్గి ఉంటే ఉచితంగా ప్రయాణం కల్పిస్తారని వారు తెలిపారు. ఈసందర్భంగా 0 చార్జ్ టికెట్‌లను మహిళలకు అందజేసి బస్సుల్లోకి అనుమతించారు. ఈకార్యక్రమంలో చెంగిచెర్ల డిపో సహాయ మేనేజర్ ఆనందరావు, సిబ్బంది సుబ్రమణ్యం, మహాదేవి, శ్రీనివాస్, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ ఎంపిటిసి సగ్గు అనిత, మాజీ ఉపసర్పంచ్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు విబి.వెంకట్‌నారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, నాయకులు సగ్గు శ్రీనివాస్, బొక్క సత్తిరెడ్డి, బర్ల రాధాకృష్ణ, సాయిచరణ్‌రెడ్డి